# ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

**• ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు**



మైనార్టీలకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహయాదవ్

బాలానగర్/అల్లాపూర్, అక్టోబర్ 1: మైనార్టీలు మిలాద్-ఉన్-నబీ వేడుకలను జరుపుకోవడం సంతోషకరమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు గౌసుద్దీన్‌తోపాటు మైనార్టీలను కలిసి ఎమ్మెల్యే మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజున మిలాద్-ఉన్-నబీ పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. మహ్మద్ ప్రవక్త సూచనలు మానవాళికి అనుసరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, ఇర్ఫాన్, హరినాథ్, మక్కల నర్సింగ్, ఖదీర్, మట్టి శ్రీను, బుర్రి యాదగిరి, బాలారాజ్‌లతో పాటు మైనార్టీలు తదితరులు పాల్గొన్నారు.

**ఫతేనగర్‌లో..**

ఫతేనగర్ డివిజన్‌లో మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. డివిజన్ పరిధిలోని శోభనకాలనీ, గౌతంనగర్‌లో అన్న సంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ మైనార్టీలను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవాళిని సన్మార్గంలో నడిపించేందుకు ప్రవక్త సూక్తులు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో సలావుద్దీన్, ఇస్మాయిల్, లతీఫ్, తాజుద్దీన్, షేక్ కరీం, ఇక్రముద్దీన్, బీఆర్ఎస్ నేతలు రవీంద్రనాథ్‌గౌడ్, సురేందర్‌నాయుడు పాల్గొన్నారు.

**అల్లాపూర్ డివిజన్‌లో..**

విలాద్-ఉన్-నబీ వేడుకలను ఆదివారం అల్లాపూర్ డివిజన్ వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. అల్లాపూర్ ప్రధాన కూడలి నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్ ముఖ్యఅథులుగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజును శాంతియుత వాతవరణంలో జరుపుకోవాలన్నారు. హిందువులు, క్రైస్తవులు ర్యాలీకి స్వాగతం పలకడం సోదరభావాన్ని తెలియజేస్తున్నదని పేర్కొన్నారు. అబ్దుల్ రహీమ్, చాంద్, రియాజ్, నజీర్, తదితరులు పాల్గొన్నారు.



ఎల్లమ్మబండ చౌరస్తాలో నిర్వహించిన మిలాద్-ఉన్-నబీ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, ముస్లింసోదరులు - మియాపూర్



మైనార్టీలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

# బీఆర్ఎస్‌వి స్కీంలు..కాంగ్రెస్‌వి స్కాంలు



టెలీఫోన్ కాలనీలో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి చామకూర మల్లారెడ్డి

- ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ నాటకం
- అన్ని వర్గాలను ఆదుకున్న ఘనత కేసీఆర్‌ది
- బోడుప్పల్‌లో రూ.489కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన
- శామీర్‌పేట మండలంలో మల్లారెడ్డి పర్యటన
- విశ్వకర్మ యజ్ఞంలో పాల్గొన్న మంత్రి

**బోడుప్పల్, అక్టోబర్01:** అబద్దాల ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను మరోసారి నయవంచన చేయడానికి ప్రయత్నిస్తుందని కార్మిక, ఉపాధి కల్పనశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.ఆదివారం రూ. 489 కోట్ల నిధులతో చేపట్టనున్న 19 అభివృద్ధి పనులను మేయర్ బుచ్చిరెడ్డి, పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రజల కోసం స్కీంల ప్రవేశపెడితే..కాంగ్రెస్ హయాంలో స్కాంలతో ప్రజలను దోపిడీ చేశారని విమర్శించారు. ప్రజాసంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధించి అభివృద్ధిలో దేశానికే దిశానిర్ధేశం చేస్తుందన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ఆరు నెలల్లో విచ్ఛినం అయ్యే కాంగ్రుస్ పార్టీ కావాలో...తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ కావాలో తెలంగాణ ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని అన్నారు.

అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ ప్రభుత్వానికి రెండ్లుకళ్లని, మ్యానిఫెస్టోలో పెట్టిన వాటిని అమలు చేస్తూ..పెట్టనివాటిని కూడా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అన్నారు.కార్యక్రమంలో మేయర్ బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ లక్ష్మీరవిగౌడ్, స్థాని క కార్పొరేటర్లు చందర్‌గౌడ్, కొత్త దుర్గమ్మ, నర్సింహ, సుమన్‌నాయక్, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణ, నాయకులు రవిగౌడ్, జంగారెడ్డి,కిశోర్‌గౌడ్, చక్రపాణిగౌడ్,జనార్ధన్‌రెడ్డి, రవికుమార్, కీర్తన్‌రెడ్డి, మోతెరాజు, శత్రజ్ఞ, పాండురంగ, టెలిఫోన్ కాలనీ ప్రతినిధులు, తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

**కులవృత్తుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

**పీర్జాదిగూడ:** కులవృత్తుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని మంత్రి అన్నారు. ఆదివారం మేడిపల్లిలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణులచే విశ్వకర్మ యజ్ఞం మహోత్సం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జంట కార్పొరేషన్ల మేయర్లు జక్క వెంకట్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ శివకుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, కార్పొరేటర్ శశిరేఖ బుచ్చియాదవ్‌లతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రిని ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. అనంతరం ఆలయ పక్కన స్థలంలో రూమ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, కార్పొరేటర్లు హరిశంకర్‌రెడ్డి, విశ్వకర్మ రాష్ట్ర ప్రతినిధులు మదన్‌మోహన్, గణేశ్‌చారి, ఆలయ కమిటీ ప్రతినిధులు, విశ్వబ్రాహ్మణ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

**ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

శామీర్‌పేట: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి మల్లారెడ్డి అన్నారు. శామీర్‌పేట మండలం లాల్‌గడి మలక్‌పేట, అలియాబాద్ గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు.అనంతరం లాల్‌గడి మలక్‌పేటలో అరవింద, జశ్వంత్ ఫాస్టర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫెల్లోషిప్ చర్చి 24వ వార్షికోత్సవంలో పాల్గొని కేక్‌కట్ చేయడంతో పాటు గౌవర సత్కారాల్లో పాల్గొన్నారు. అనంతరం అలియాబాద్‌లో వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి గ్రామంలో రామాలయం, బీరప్ప ఆలయం, ఎల్లమ్మ వంటి మొత్తం 5 ఆలయాలకు రూ.10 లక్షలు తన సొంత నిధులు అందజేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సుదర్శన్, జడ్పీటీసీ అనితలాలయ్య, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, కుమార్‌యాదవ్, ఎంపీటీసీ శ్రీనివాస్, రైతుబంధు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు, జగదీశ్‌గౌడ్, నర్సింహారెడ్డి, కుమార్, ఇమ్మాన్, కుమార్, విలియమ్స్, నాగేశ్ పాల్గొన్నారు.

## పండుగలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి..



మిలాద్-ఉన్-నబీ ర్యాలీలో పాల్గొన్న మహేందర్‌రెడ్డి, మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్

**జవహర్‌నగర్, అక్టోబర్ 1:** పండుగలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, మహ్మద్ ప్రవక్త సందేశాలు ఆచరిస్తే సన్మార్గంలో ప్రయణిస్తారని మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డి అన్నారు. ఈద్ మిలాద్-ఉన్-నబీని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఆదివారం జవహర్‌నగర్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చామకూర మహేందర్‌రెడ్డి, మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్‌సభ్యుడు ఫారూక్, బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, సోషల్ మీడియా కన్వీనర్ అహ్మద్‌పాషా, నాయకులు రాజశేఖర్, సతీష్‌గౌడ్, మతిన్, రఫీక్, ముస్లింలు పాల్గొన్నారు.

**కాచవానిసింగారంలో ..**

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్1:** ఘట్‌కేసర్ మండలం కాచవానిసింగారం పంచాయతీ పరిధిలోని మహేశ్వరినగర్ కాలనీలో మిలాద్ ఉన్ నబీ పండుగను బిస్మిల్లా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్, అసోసియేషన్ సభ్యులు సయ్యద్ ఖాదీర్, ఉపాధ్యక్షుడు సయ్యద్ సాలార్, సభ్యులు సిరాజ్, సాధిక్, అబ్దుల్లా పాల్గొన్నారు.

**మేడ్చల్‌లో ...**

**మేడ్చల్, అక్టోబర్ 1 :** మిలాద్ ఉన్ నబీ వేడుకలను పురస్కరించుకొని మేడ్చల్‌లో ముస్లింలు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ బీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు సయ్యద్ ఇనాయత్ అలీ, మహబూబ్‌అలీ, సయ్యద్ లాయక్ అలీ, రఫీక్, సమద్‌ఖాన్, మునీర్ మొలిసాబ్, ఆబేద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ఆదర్శం.. నాగారం మున్సిపాలిటీ

**మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 1:** అభివృద్ధికి ఆదర్శం నాగారం మున్సిపాలిటీ అని చైర్మన్ చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు రేణుక ఎల్లమ్మ కాలనీలో రూ.10 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను, సాయి శుక్ల కాలనీలో రూ. 10 లక్షలతో చేపట్టిన అంతర్గ మురికి కాలువ పనులను చైర్మన్ ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సబిత, నాయకులు ఆంజనేయులు గౌడ్, అధికారులు, సిబ్బంది, కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణ

**మేడ్చల్, అక్టోబర్ 1:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సోమవారం మంత్రి మల్లారెడ్డి ఆవిష్కరించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు మంత్రి గుండ్లపోచంపల్లికి చేరుకొని, విగ్రహానికి ఆవిష్కరిస్తారని తెలిపారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై, విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నేడు మాంసం దుకాణాలు బంద్

**బోడుప్పల్, అక్టోబర్01:**గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్2న బోడుప్పల్ పరిధిలోని మాంసం దుకాణాలను తెరవకూడదని కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి ఓ ప్రకటన తెలిపారు. మాంసపు దుకాణాలు మూసివేయాలని, ఎటువంటి క్రయవిక్రయాలు చేయరాదని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తెరిచినచో మున్సిపల్ యాక్ట్ 2019 ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

## నీలిమా దవాఖాన సేవలు ప్రశంసనీయం

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 1:** పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న నీలిమా దవాఖాన సేవలు ప్రశంసనీయమని అవుషాపూర్ సర్పంచ్ కావేరి మశ్చేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధి అవుషాపూర్‌లో నీలిమా దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 711 మంది రోగులను పరిక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో దవాఖాన సీఈవో డాక్టర్ నీలిమ, ఉప సర్పంచ్ ఐలయ్య యాదవ్, పంచాయతీ సభ్యులు, దావాఖన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.